క్లుప్తంగా

గంగమ్మకు ప్రత్యేక పూజలు



గంగమ్మతల్లిని ఊరేగిస్తున్న భక్తులు

చేజర్ల(సోమశిల) : అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని చేపల కాలనీలో గంగమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లిని ప్రధాన వీధుల్లో ఊరేగించి పెన్నానది వద్ద పూజలు జరిపారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, జాలర్ల కుటుంబాలు వేటకు వెళ్లినప్పుడు క్షేమంగా ఉండాలనే ఉద్దేశంతో పూజలు చేశామని స్థానికులు తెలిపారు.

అచ్చమాంబకు పొంగళ్లు



విశేషాలంకరణలో అచ్చమాంబ

ఆత్మకూరురూరల్(మర్రిపాడు) : మర్రిపాడు మండలం పొంగూరు మాలిచేలో కొలువైన అచ్చమాంబ పేరంటాళ్ల దేవాలయం వద్ద ఆదివారం భక్తులు పొంగళ్లు పొంగించి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అర్చకుడు పొశర్లపూడి వెంకటేశ్వర్లు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

23న పెంచలస్వామి విగ్రహావిష్కరణ

ఆత్మకూరురూరల్ : మండలంలోని దేపూరులో కొలువైన హనుమాన్ భక్తుడు పెంచలస్వామి దేవాలయం వద్ద ఈనెల 23న స్వామి విగ్రహావిష్కరణ చేయనున్నట్లు నిర్వాహకులు నాయుడు పెంచలనాయుడు, నాయుడు భాస్కర్‌నాయుడు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద స్వామివారి జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ, గ్రంథాలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయం వద్ద నిర్వహించే అన్నప్రసాద వితరణలో పాల్గొనాలని కోరారు.

క్రికెట్ కిట్ అందజేత



ఆత్మకూరు : పట్టణ పరిధిలోని 20వ వార్డుకు చెందిన పలువురు యువకులకు మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్ తన సొంత నిధులతో క్రికెట్ కిట్‌ను ఆదివారం అందజేశారు. గతంలో వారు క్రికెట్ కిట్ కావాలని అడిగిన నేపథ్యంలో తెప్పించి అందించారు. కార్యక్రమంలో 20వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ప్రసాద్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



మేకపాటి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వెంకటాద్రిపాలెం వాసులు

వింజమూరు(ఉదయగిరి) : మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో టీడీపీకి చెందిన పలు కుటుంబాల వారు స్థానిక నేత అనంత్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వింజమూరు ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో జరిగిన నూతన సొసైటీ చైర్మన్ ప్రమాణస్వీకార సభలో వీరు పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, ఎంపీపీ ఇనగలూరి మోహన్‌రెడ్డి, పార్టీ నేతలు గువ్వల కృష్ణారెడ్డి, ఎం.బాబు, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య ఉన్నారు.

సేవా భారతి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

నెల్లూరు(బృందావనం): సేవా భారతి నెల్లూరు నగర శాఖ ఆధ్వర్యంలో కోటమిట్ట జై భజరంగ వ్యాయామశాల ప్రాంగణంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జయభారత్ హాస్పిటల్ డాక్టర్ చైతన్య రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా భారతి సమన్వయకర్త కనగలూరు స్వామి మాట్లాడుతూ పి.వెంకయ్య స్మృత్యర్థం ఆయన భార్య అంజమ్మ కుటుంబసభ్యుల సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి 57 మంది రోగులకు చికిత్స అందించామన్నారు.

కొనసాగిన వైఎస్సార్‌సీపీ హవా



డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న రాధమ్మ



మారంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



పడచల వినోద్



నూలు మంగమ్మ



కరేటి సుశీలమ్మ



షేక్.మస్తాన్‌బీ



గొర్సిపాటి అశోక్



కె.వెంకటేశ్వర్లు



ఎం.లక్ష్మి

ఆత్మకూరు : ఆత్మకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఇటీవల జరిగిన పంచాయతీ ఉపఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ హవా కొనసాగింది. నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, మర్రిపాడు, చేజర్ల మండలాల్లో మొత్తం 11 వార్డులకు, ఆత్మకూరు మండలంలోని చెర్లోయడవల్లి గ్రామ సర్పంచ్ పదవికి నోటిఫికేషన్ వెలువడింది. 11 వార్డులకు గానూ 9 వార్డులు వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవంగా గెలుపొందగా, చేజర్ల మండలం పాతపాడు గ్రామంలోని 5వ వార్డుకు ఎన్నిక జరిగ్గా టీడీపీ మద్దతుదారుపై వైఎస్సార్‌సీపీ మద్దతుదారు గెలుపొందారు. మర్రిపాడు మండలం పొంగూరు కండ్రిక పంచాయతీలో మాత్రమే టీడీపీ మద్దతు అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఏకగ్రీవాలిలా..

- మండలంలోని చెర్లోయడవల్లి సర్పంచ్ స్థానం సైతం వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి ప్రభావతమ్మ ఏకగ్రీవంగా గెలుపొందారు.
- ఆత్మకూరు మండలం మహిమలూరు ఏడో వార్డుకు మారంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి మూడో వార్డుకు పడచల వినోద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- చేజర్ల మండలం కోటితీర్థంలో ఎనిమిదో వార్డుకు నూలు మంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- చేజర్ల మండలం మాముడూరు ఒకటో వార్డుకు కరేటి సుశీలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- అనంతసాగరం మండలం మినగల్లు 8వ వార్డుకు గొర్సిపాటి అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ఏఎస్‌పేట మండలం జమ్మవరం 10వ వార్డుకు కప్పల రాధమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ఏఎస్‌పేట మండలం చిరమన మూడో వార్డుకు కె.వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ఏఎస్‌పేట మండలం వేల్పులగుంట 2, 3 వార్డులకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు జి.పెదవీరయ్య, ఎం.లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పోటీలో..

- చేజర్ల మండలం పాతపాడు ఐదో వార్డుకు వైఎస్సార్‌సీపీ మద్దతుతో గెలుపొందిన షేక్.మస్తాన్‌బీ.

ఎనిమిది చోట్ల జయకేతనం

ఉదయగిరి : ఉదయగిరి నియోజకవర్గంలో జరిగిన పంచాయతీ ఉపఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ హవా కొనసాగింది. నియోజకవర్గంలో మొత్తం 15 వార్డులతో పాటు జలదంకి లింగరాజు అగ్రహారం సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేశారు. వీటిలో లింగరాజు అగ్రహారం సర్పంచ్ స్థానంతో పాటు, జలదంకి మండలంలోని వేములపాడు, కొండాపురం మండలం సాయిపేటకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. వీటిలో సర్పంచ్ స్థానంలో టీడీపీ సానుభూతి పరుడు విజయం సాధించారు. వేములపాడులో వైఎస్సార్‌సీపీ బలపరిచిన వ్యక్తి, సాయిపేటలో టీడీపీ బలపరిచిన వ్యక్తి వార్డు సభ్యులుగా విజయం సాధించారు. మొత్తం 8 చోట్ల వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు.

జలదంకి : మండల పరిధిలో ఐదు వార్డు సభ్యుల ఎన్నికకు సంబంధించి నాలుగు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికవగా, ఒక స్థానంలో పోటీ జరిగింది. అందులోనూ టీడీపీ అభ్యర్థిపై వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. సోమరపాడులో ఒకటో వార్డుకు ఏపూరి విజయ, వేములపాడు నాలుగో వార్డుకు పి.మాధవ, కమ్మవారిపాళెం ఒకటో వార్డులో కె.సుమలత, చినక్రాక ఒకటో వార్డులో సురే యానాదిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వేములపాడు ఏడో వార్డుకు ఉపఎన్నిక జరగ్గా పొట్లూరి ఆదిలక్ష్మమ్మ 32 ఓట్లతో టీడీపీ బలపరిచిన అభ్యర్థిపై గెలుపొందారు. లింగరాజు అగ్రహారం సర్పంచ్ స్థానానికి టీడీపీ బలపరిచిన అభ్యర్థి మంగల తిరుమల 88 ఓట్లతో గెలుపొందారు.



విజయతో పార్టీ నేతలు



కర్ణం సుమలత



మాధవ



ఆదిలక్ష్మమ్మ

కావలిలో..

కావలి : మండలంలోని తుమ్మలపెంట గ్రామ పంచాయతీలో ఎనిమిదో వార్డు సభ్యుడిగా వైఎస్సార్‌సీపీ బలపరిచిన అక్కంగారి శివశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రూ.1000 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం



మాట్లాడుతున్న మేకపాటి రాజారెడ్డి



ర్యాలీగా వెళ్తున్న పార్టీ శ్రేణులు

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి

వింజమూరు(ఉదయగిరి) : వైఎసార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.1000 కోట్లు ఖర్చు చేసిందని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వకర్త మేకపాటి రాజారెడ్డి పేర్కొన్నారు. వింజమూరులో సొసైటీ నూతన అధ్యక్షుడు మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకార సభలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డితో కలిసి ఆయన ఆదివారం పాల్గొని, మాట్లాడారు. ఇంత అభివృద్ధి జరుగుతున్నా.. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తుంటే సచివాలయ భవనాలు, సీసీరోడ్లు, నాడు–నేడు పనులు, ఆస్పత్రులు ఇలా ఎన్నడూ లేనివిధంగా పల్లెల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో వైఎస్సార్‌పీపీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వంటేరు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ రైతుల పక్షపాతి అని, వారికి మేలు జరిగేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. సొసైటీ నూతన అధ్యక్షుడు విజయరెడ్డి రైతులకు మేలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అనంతరం నూతన సొసైటీ అధ్యక్షుడిగా మలిరెడ్డి విజయరెడ్డి, డైరెక్టర్లుగా అనంగి రాజేష్, డబ్బుగొట్టు వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు పంచాయతీ ఆవరణ నుంచి సొసైటీ భవనం వరకు తప్పెట్లు, బాణసంచా, పూల వర్షంతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్టేజీపై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, ఎంపీపీ మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, వైద్యులు మాసిలామణి, నేతలు గువ్వల కృష్ణారెడ్డి, మద్దూరి బాబు, గణపం కిరణ్, గణపం రమేష్ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత



ఖాజావలీ (ఫైల్)



ఖాజావలీ మృతదేహాన్ని సంస్థకు అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూరు : సీపీఎం నేత ఖాజావలీ శనివారం మృతి చెందడంతో ఆయన కోరిక మేరకు మృతదేహాన్ని నెల్లూరు పినాకిని దేహ సమర్పకుల సంస్థకు అందజేశారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఖాజావలీ మృతదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఆదివారం ఉంచారు. అనంతరం నెల్లూరు నుంచి వచ్చిన సంస్థ సభ్యులకు మృతదేహాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు జి.లక్ష్మీపతి, న్యాయవాది శేషారెడ్డి, పార్టీ టౌన్ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, కేవీపీఎస్ జిల్లా నేతలు ఎ.నాగయ్య, షేక్ సందానీ, ఎం.నాగేంద్ర, జి.శివప్రసాద్, హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

తోటి వారికి సాయపడుతూ సాగాలి



- తెలుగుభారతి ఆధ్వర్యంలో మంచిమాట

ఆత్మకూరు : మనం తోటి వారికి సాయపడుతూ సాగాలని, అప్పుడే మానవ జీవితం సార్థకం అవుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణానికి చెందిన తెలుగుభారతి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతినెలా నిర్వహించే మంచిమాట కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం మేధా పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ జీవిత పరమార్థం అనే అంశంపై మాట్లాడుతూ గంధపు చెట్టు తనను ముక్కలుగా కోసినా సుగంధాన్ని వెదజల్లుతుందని, కొవ్వొత్తి సైతం కాలిపోతూ వెలుగునిస్తుందని, అలాగే మానవ జన్మ ఎత్తినందుకు ప్రతిఒక్కరు ఉన్నంతలో తోటి వారికి సాయపడుతూ మేలు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో నిత్యాన్నదానం చేస్తున్న దాత కంచి పరమేశ్వరరెడ్డిని సేవా సమితి కార్యవర్గ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు ఎస్వీ చలమయ్య, రమణయ్య, యానాదిరెడ్డి, కేవీ శేషారెడ్డి, టీసీవీ సుబ్బయ్య, వి.నారాయణరావు, ఎస్.సుబ్బరాయుడు, పెద వెంకటరెడ్డి, సుబ్రహ్మణ్యం, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో నిరసన



నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

ఆత్మకూరు : ఢిల్లీలోని సూర్జీత్ భవన్‌కు పోలీసులు తాళాలు వేయడం దారుణమని, అక్కడ నిర్వహించాల్సిన సెమినార్‌ను ఆపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం హేయమైన చర్య అని సీపీఎం నేతలు విమర్శించారు. ఈ మేరకు వారు ఆత్మకూరు పట్టణంలో ఆదివారం వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాజధాని నగరంలో సెమినార్లు నిర్వహించేందుకు ప్రతిపక్షాలకు హక్కు లేకుండా చేయడాన్ని వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ, ఐద్వా, రైతు కూలీ సంఘాలకు చెందిన డేవిడ్‌రాజు, జి.లక్ష్మీపతి, ఆత్మకూరు నాగయ్య, జీవీ శివప్రసాద్, షేక్ గుల్జార్‌బేగం, కృష్ణప్రసాద్, ఆళ్ల హజరత్తయ్య, వాగాల శ్రీహరి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలకు తరలిన ఉద్యోగులు

ఆత్మకూరు : విజయవాడలో సోమవారం జరుగనున్న ఏపీఎన్‌జీఓ అసోసియేషన్ రాష్ట్ర మహాసభకు ఆత్మకూరు డివిజన్ నుంచి పలువురు ఉద్యోగులు ఆదివారం సాయంత్రం తరలివెళ్లారు. 21వ స్టేట్ కౌన్సిల్ మీటింగ్ విజయవాడలో జరుగుతున్న క్రమంలో అసోసియేషన్ ఆత్మకూరు తాలుకా కార్యవర్గ ప్రెసిడెంట్ బి.శైలజ, కార్యదర్శి బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలు మండలాల ఉద్యోగులు పట్టణంలోని బంగ్లా సెంటర్‌కు చేరుకుని ప్రత్యేక బస్సులో విజయవాడకు తరలివెళ్లారు.



వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

చేజర్ల(సోమశిల) : అనంతసాగరం మండలం ముస్తాపురం గ్రామంలో ఎంఎన్‌హెచ్(ముస్తాపురం నేచర్ ఆఫ్ హెల్పింగ్) ఫౌండేషన్ ద్వారా ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. రోగులకు బీపీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి సుమారు 100 మంది రోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఎస్.మౌలాలి, ఉపాధ్యక్షులు ఎస్.నూర్‌బాషా, వెంకటేష్, అబ్బాస్, అలీ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



కావలి : పట్టణంలోని వెంగళరావు నగర్‌లో నిరుపేదలకు విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి పర్యవేక్షణలో డీఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో బియ్యం, వంట సామగ్రిని ఆదివారం అందజేశారు. సుమారు 60 మంది పేదలకు వీటిని అందజేసినట్లు సేవా సమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి తెలిపారు. పేదలను ఆదుకుంటున్న వినయ్‌కుమార్‌రెడ్డి, విద్యాధర్‌కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, రంగనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో బస్ స్టాప్ నిర్మాణం



వింజమూరు(ఉదయగిరి) : వింజమూరు మండల కేంద్రం ఆత్మకూరు మార్గంలో పాతూరు వద్ద యల్లాల కుటుంబసభ్యులకు చెందిన సొంత స్థలంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రయాణికుల బస్ స్టాప్‌ను ఆదివారం ప్రారంభించారు. తొలుత దాతలు యల్లాల శ్రీనివాసరెడ్డి, రఘురామిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, రాఘవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చారు. భవిష్యత్తులో ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపడుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ మోహన్‌రెడ్డి, సర్పంచ్ సుజన, సొసైటీ అధ్యక్షుడు మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణపై అవగాహన



ర్యాలీగా వెళ్తున్న ఆరోగ్య సిబ్బంది

చేజర్ల : చేజర్ల పీహెచ్‌సీలో ప్రపంచ దోమల నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రయ్య పలు సూచనలు సలహాలు అందించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, నిల్వ నీటిని తొలగించి రెండు గంటలు ఆరబెట్టాలన్నారు. పూలకుండీలు, టీ కప్పులు, కొబ్బరి చిప్పల్లోని నీటిని పారబోయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రభావతి, ఎస్వీ రమణమ్మ, ఈ.మస్తానయ్య, సీహెచ్ చిన్నయ్య, లక్ష్మీనారాయణమ్మ, ఎస్‌కే షకీల, ఎన్.రత్నకుమారి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానికి ఘన నివాళి



కావలి : రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో..

కావలి : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కావలిలోని ఆయన విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చింతాల వెంకట్రావు ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్లపల్లి సురేష్‌బాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మానస, నేతలు కరుణాకర్, అంకయ్య, మధు పాల్గొన్నారు.

చేజర్ల(సోమశిల) : అనంతసాగరం బస్టాండ్ సెంటర్‌లో రాజీవ్ గాంధీ జయంతిని నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కో–ఆప్షన్ సభ్యుడు వేము హరిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వేము ప్రవీణ్‌అశోక్, షేక్.మస్తాన్, శేషయ్య, మహబూబ్‌బాషా, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు : పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చేవూరి శ్రీధర్‌రెడ్డి నేతృత్వంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, కార్యకర్తలు రసూల్, సతీష్, సుల్తాన్, మస్తాన్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి యోగా పోటీలు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలో ఆదివారం షిర్డీసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యోగా పోటీలు జూనియర్, సీనియర్ విభాగాల్లో జరిగాయి. విజేతలకు కేంద్ర సమాచార శాఖ అధికారి నాగసాయి సూరి బహుమతులు అందజేశారు. విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆ అసోసియేషన్ నిర్వాహకులు పెంచలయ్య, విజయకుమార్‌రెడ్డి తెలిపారు.